క్లుప్తంగా

గర్భిణులకు మెరుగైన వైద్యం



రోగులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్

ఆత్మకూరు: గర్భిణులకు మెరుగైన వైద్యం అందించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ గర్భిణులకు ప్రభుత్వ వైద్యశాలలో స్కానింగ్‌తో పాటు, అత్యాధునిక వైద్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సౌకర్యాలు సమకూరుస్తున్నారన్నారు. వైద్యశాలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటేష్‌గౌడ్, వైద్యాధికారి వెంకటరమణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీమా సాయం అందజేత

వెలుగోడు: మండల పరిధిలోని గుంతకందాల గ్రామంలో బాధిత కుటుంబాలకు వైఎస్సార్ బీమా కింద తక్షణసాయం కింద సర్పంచ్ మేలు అచ్చమ్మ ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున అందజేశారు. ఈనెల 7, 8 తేదీల్లో అదే గ్రామానికి చెందిన వీబూది మల్లికార్జున, రవిబాబులు అనారోగ్యంతో మృతి చెందారు. వారికి వైఎఎస్సార్ బీమా వర్తించడంతో వారి కుటుంబ సభ్యులకు సొమ్మును అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవీణ్ నాయక్,వెల్ఫేర్ అసిస్టెంట్ సనావుల్లా, వైఎస్సార్‌సీపీ నాయకులు శివయ్య పాల్గొన్నారు.

ముగ్గురిపై బైండోవర్ కేసులు

మహానంది: మహానంది గ్రామానికి చెందిన వివిధ నేరాలకు పాల్పడిన ముగ్గురిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నాగార్జున రెడ్డి సోమవారం తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారిని తహసీల్దార్ ఎదుట హాజరు పరిచి బైండోవర్ చేశామన్నారు.

తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు



త్రాసులకు ముద్రలను పరిశీలిస్తున్న తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ అనిత

జూపాడుబంగ్లా: వ్యాపారులు తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని తూనికలు, కొలతల శాఖ నంద్యాల జిల్లా ఇన్‌స్పెక్టర్ అనిత హెచ్చరించారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వ్యాపారుల త్రాసులు,తూనిక యంత్రాలు, రాళ్లకు జూపాడుబంగ్లా కేసీ కెనాల్ విశ్రాంతి భవనం వద్ద ముద్రలు వేశారు.ఆమె విలేకరులతో మాట్లాడుతూఎల్రక్టానిక్ యంత్రాలకు ఏడాదికో పర్యాయం తప్పనిసరిగా తూనికలు, కొలతలశాఖ అధ్వర్యంలో సీలు వేయించుకోవాలన్నారు. మ్యానువల్‌గా తూచే తక్కెడ, రాళ్లకు ప్రతి రెండేళ్లకో పర్యాయం ముద్రలు వేయించుకోవాలని చెప్పారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

పగిడ్యాల: అంగన్‌వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ భారతికి వినతపత్రం అందజేశారు. అంగన్‌వాడీ ప్రాజెక్ట్ గౌరవాధ్యక్షుడు భాస్కరరెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లకు కనీసం వేతనం కింద రూ.26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫేస్ యాప్(ముఖ హాజరు)ను రద్దు చేసి పర్యవేక్షణ పేరుతో వేధింపులను ఆపాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఓంకారంలో టెంకాయల వేలం వాయిదా

బండిఆత్మకూరు:ఓంకార క్షేత్రంలో టెంకాయల వేలం పాట వాయిదా పడింది. గతేడాది రూ. 6.70 లక్షలకు వేలం పాట జరగగా, ఈ ఏడాది అత్యధికంగా రూ. 6.30 లక్షలకు వేలం పాడారు.ఇది గతేడాదికంటే తక్కువ ఉండటంతో వేలం పాటను వాయిదా వేసినట్లు ఈఓ మోహన్ తెలిపారు. ఇదే క్రమంలో ఐసు బండ్లకు కూడా వాయిదా పడింది. అదేవిధంగా కూల్‌డ్రింక్స్‌కు వేలం పాట జరగగా రూ. 2.11 లక్షల ఆదాయం, పాద రక్షలకు వేలంలో రూ.1.36 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో వివరించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

బండిఆత్మకూరు: స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. బండిఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి భావనారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. తర్వాత ఆరోగ్యం సరిగా లేని వారికి రక్త పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు.

మాట తప్పని, మడమ తిప్పని సీఎం

- మూడేళ్లలోనే 98శాతం హామీలు అమలు
- పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు
- నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- ప్రజాసంకల్ప యాత్ర చేపట్టి నాలుగేళ్లైన సందర్భంగా పాదయాత్ర



నందికొట్కూరులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్, వైఎస్సార్‌సీపీ నాయకులు

జూపాడుబంగ్లా: ఎన్ని అవాంతరాలెదురైనా ఇచ్చిన మాట తప్పని, మడమ తిప్పని ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ కొనియాడారు. జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర పూర్తై నాలుగేళ్లయిన సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే తొగురు ఆర్థర్, వైఎస్సార్‌సీపీ నాయకులు మండలంలోని బొల్లవరం గ్రామం నుంచి పార్టీ కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్ర నందికొట్కూరు పట్టణానికి చేరుకోగానే అల్లూరు రోడ్డులోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అక్కడి నుంచి పాతబస్టాండు చేరుకొని అక్కడ వైఎస్సార్ విగ్రహానికి, పటేల్ సెంటర్‌లో సర్దార్‌వల్లభాయ్ పటేల్, జివ్వాజి సుంకన్నగౌడు, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయానికి చేరుకొన్నారు. అక్కడ కేక్‌కట్‌చేసి పార్టీ నాయకులతో సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇడుపులపాయనుంచి ఇచ్చాపురం వరకు 3,648 కిలోమీటర్ల పాదయాత్ర చేసి జగనన్న చరిత్ర సృష్టించారన్నారు. పాదయాత్రలో ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, అవ్వా, తాత, అక్కా, చెల్లెమ్మ ల కష్టాలను కళ్లారా చూసి, విని చలించిపోయారని చెప్పారు. సీఎం అయ్యాక వారి కష్టాలను తీర్చుతానని ఆయన హామీలు ఇచ్చారని తెలిపారు.

నేరుగా లబ్ధిదారులకే పథకాలు

జగనన్న సీఎం అయ్యాకా మెనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98శాతం మూడేళ్లకే పూర్తిచేసిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే అన్నారు. దళారీ వ్యవస్థను తొలగించి వలంటీరు, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటుచేసి అవినీతి, అక్రమాలకు తావులేకుండా అర్హులైన వారికి ఇంటివద్దకే సంక్షేమ పథకాలందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేన్నారు. గతంలో రూ.1,000లు ఇచ్చిన పింఛన్ మొత్తాన్ని రూ.2,250లతో ప్రారంభించి ఏటా రూ.250లు పెంచుతూ నేడు రూ.2,750ల ఇస్తున్నారని తెలిపారు.

సీఎం సహకారంతో పట్టణంలో అభివృద్ధి పనులు

సీఎం సహకారంతో నందికొట్కూరు పట్టణంలో సిమెంటు రోడ్లు,డ్రైనేజీల నిర్మాణంతో పాటు మిడుతూరు, జడ్‌వారిపల్లెలో నూతన లిఫ్టులను మంజూరు చేయించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో హాసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రమాదేవి, ఉర్దూ అకాడమి డైరెక్టర్ షకూర్‌మియ్యా, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, సహకార సొసైటీ చైర్మన్లు హుసేనయ్య, హరిసర్వోత్తమరెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు వనజ, కౌన్సిలర్ జాకీర్‌హుసేన్, వైఎస్సార్‌సీపీ నాయకులు జాన్,విక్టర్, జూపాడుబంగ్లా నాయకులు జంగాల పెద్దన్న, ఉస్మాన్, బాలమద్దిలేటి, శివానందరెడ్డి, దేవసహాయం, నవీన్, ఉదయ్‌కిరణ్‌రెడ్డి, మహేష్,రత్నం, వేల్పుల నాగన్న, అయ్య న్న, బంగారం, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

పరిపాలనలో ఆదర్శం మన సీఎం

పాములపాడు: పరిపాలనలో ఆదర్శం మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీటీసీ సభ్యురాలు రమాదేవి అన్నారు. ప్రజా సంకల్పయాత్ర చేపట్టి నాలుగేళ్లు గడిచిన సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు సోమవారం మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ మాట తప్పని నాయకుడు ముఖ్యమంత్రి జగనన్న అని కొనియాడారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలకు చేసిన మంచితోనే అత్యధిక మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కో ఆప్షెడ్ సభ్యుడు ముర్తుజావలి, పీఎంసీ చైర్మన్ షేక్షావలి, నాయకులు రాజన్న, శివలింగం, కేశవగౌడు, చెంచునాగన్న, రామ్మోహన్, స్వామిదాసు తదితరులు పాల్గొన్నారు.



పాములపాడు వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ప్రజా సంకల్ప యాత్ర చరిత్రాత్మకం



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వెలుగోడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి నేటితో నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా వెలుగోడు పట్టణంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మండల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్ వెల్పుల జయపాల్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లోనే ప్రజా సంకల్ప యాత్ర ఓ సంచలనం,చరిత్రాత్మకమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద 2017 నవంబర్ 6న ప్రారంభమైన ప్రజా సంకల్ప యాత్ర కోట్లాది జనం మధ్య వారి హృదయాలను స్పృశిస్తూ 2019 జనవరి 9వ తేదీన శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం వరకు సాగిందన్నారు. రాష్ట్రంలో 341 రోజుల పాటు 3648 కి.మీ మేర యాత్ర సాగిందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇలియాస్‌ఖాన్, జిల్లా పరిషత్ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ సులేమాన్, నాయకులు దేశం తిరుపంరెడ్డి, తెలుగు రమణ,కె.రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రజాసంక్షేమం

ఆత్మకూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర చేపట్టి పేదల కష్టాలు తెలుసుకున్నారని, అధికారంలోకి వచ్చాక వాటి పరిష్కారం కోసం నవరత్నాల పథకాలను అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు అంజాద్‌అలీ, జెడ్పీటీసీ కురుకుంద శంకర్ రెడ్డి అన్నారు. ప్రజా సంకల్పయాత్రకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం పట్టణంలోని నంద్యాల టర్నింగ్ వద్ద దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్, కలిముల్లా, యునస్, రెహమాన్, ప్రకాష్‌రావు, తిమోతి, బైరాపురం షేక్‌మహబూబ్‌బాషా, పాన్‌బాషా, లాలు, రవినాయక్, మౌలాలి,శేషిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు,కార్యకర్తలు

ప్రతి గ్రామంలో ఉపాధి పనులు

జూపాడుబంగ్లా: ప్రతి గ్రామంలో ఉపాధి పనులు వెంటనే ప్రారంభించి కూలీల సంఖ్యను పెంచాలని ఏపీడీ అన్వరాబేగం ఆదేశించారు. సోమవారం ఆమె మండలంలోని 80బన్నూరు, మండ్లెం గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధికూలీలతో మాట్లాడుతూ నిర్ణీత కొలతల ప్రకారంగా పనులు చేస్తే రోజుకు రూ.250 గిట్టుబాటు కూలి లభిస్తుందన్నారు. అలాగే మేట్లు తప్పనిసరిగా ఉపాధికూలీల హాజరును ఆన్‌లైన్‌లోనే నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఆమె ఉపాధి హామీ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలం వ్యాప్తంగా నిత్యం 3వేల మంది ఉపాధి కూలీలకు పనులు కల్పించాల్సి ఉండగా కేవలం 500 మందికి మాత్రమే పనులు చూపుతుండటంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. టీఏలు వెంటనే గ్రామాల్లోకి వెళ్లి ఉపాధికూలీలతో మాట్లాడి వారికి పనులు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈసీ నజీర్ అహమ్మద్, టీఏలు ఇజ్రాయేల్, వెంకటేశ్వరమ్మ, చిన్న తదితరులు పాల్గొన్నారు.



ఉపాధికూలీలతో మాట్లాడుతున్న ఏపీడీ అన్వరాబేగం

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి

- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- రోళ్లపాడులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

మిడుతూరు: ప్రజా సంక్షేమం, అభివృద్ధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, ఆయనే మళ్లీ సీఎం కావాలని, మీరు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రోళ్లపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే మొదట జాతిపిత మహాత్మాగాంధీజీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటిటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. సీసీ రోడ్డు, నూతన పెన్షన్లు, లబ్ధిరులకు ఇళ్ల పట్టాల మంజూరు, అగ్రిగోల్డ్ డబ్బులు రాలేదని, రోళ్లపాడు అభయారణ్యంలో సంచరిస్తున్న కృష్ణజింకలు సాగు చేసిన పంటలు నష్టపరుస్తున్నాయని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగారెడ్డి రామస్వామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పేరెడ్డి రామకృష్ణారెడ్డి, కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగాల సిద్ధారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమి బోర్డు డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, చౌట్కూరు సర్పంచ్ మదార్ సాహెబ్, ఎంపీడీఓ జీఎన్ఎస్‌రెడ్డి, తహసీల్దార్ సిరాజుద్దీన్, వైఎస్సార్‌సీపీ నాయకులు సల్కోటి గోవర్ధన్‌రెడ్డి, గోపు చంద్రశేఖరరెడ్డి, నాగటూరు సుధాకర్‌రెడ్డి, మాదిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వెంకటసుబ్బయ్య , నాగన్న, ఇనాయతుల్లా, సాధిక్, గఫూర్, రమేష్, సీతారాముడు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల అమలును వివరిస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

ద్విచక్రవాహనాలు ఢీ.. ముగ్గురికి తీవ్ర గాయాలు

జూపాడుబంగ్లా: రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం తంగడంచ చెక్‌పోస్టు వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కర్నూలు బుధవార పేటకు చెందిన బి.వెంకటేశ్వర్లు పాములపాడు మండలంలోని లింగాల గ్రామానికి బైక్‌పై బయలుదేరాడు. తంగడంచ చెక్‌పోస్టు వద్ద తంగడంచ నుంచి పారుమంచాలకు వెళ్తున్న శ్రీనివాసులు, శశికళ బైక్‌ను రోడ్డు దాటిస్తుండగా వేగంగా వచ్చిన వెంకటేశ్వర్లు వాహనం ఢీకొంది. ప్రమాదంలో రెండు బైక్‌లు పదిమీటర్ల దూరం ఎగిరి రోడ్డుపక్కన గుంతలో పడిపోయాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికీ కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం 108లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకొన్న కానిస్టేబుల్ దస్తగిరి సంఘటనా ప్రాంతానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకొన్నారు.

జివ్వాజి సుంకన్నగౌడు దానగుణం అమోఘం



అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే తొగురు ఆర్థర్



జువ్వాజి విగ్రహానికి పూలమాల వేస్తున్న చైర్మన్

జూపాడుబంగ్లా: జివ్వాజి సుంకన్నగౌడు దానగుణం అమోఘమని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ దానగుణాన్ని అలవర్చుకోవాలని నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జివ్వాజి సుంకన్నగౌడు సేవాసమితి అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడు అధ్వర్యంలో 135వ జయంతి వేడుకలను నందికొట్కూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే, చైర్మన్, కౌన్సిలర్లు సుంకన్నగౌడు విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. పాఠశాలలు, మున్సిపాలిటీ కార్యాలయం , కళ్యాణ మండపాలు, హాస్టళ్ల నిర్మాణం కోసం రూ.కోట్ల విలువైన స్థలాలను దానం చేశారని తెలిపారు. అనంతరం కేక్‌కట్‌చేసి నందికొట్కూరు ప్రభుత్వ వైద్యశాల వద్ద గర్భిణులు, బాలింతలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జివ్వాజి సుంకన్నగౌడు విగ్రహానికి హెచ్ఎం శ్రీధర్‌బాబు పూలమాలవేసి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నంది కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, వైఎస్సార్‌సీపీ నాయకులు జబ్బార్, సలాం, వీరకుమార్‌గౌడు, దేశెట్టి శ్రీనివాసులు, బజాజ్ రంగస్వామి, జయన్న, ఆరుద్ర స్వామి, చింతావిజ్జి, డాక్టర్ రాయుడు, అరుణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహానందీశ్వరుడికి పల్లకీ సేవ

మహానంది: మహానందిలో వెలసిన శ్రీకామేశ్వరిదేవి సహిత మహానందీశ్వర స్వామి దంపతులు సోమవారం రాత్రి పల్లకీలో విహరించారు. ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, అర్చకులు స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఆలయ ప్రకారంలో ఊరేగించారు. కార్యక్రమాల్లో ఆలయ సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, నిత్యాన్నదాన ప్రసాద కూరగాయల దాత టి.ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీ హక్కుల పరిరక్షణ కమిటీ ఎన్నిక

ఆత్మకూరు: మైనార్టీ హక్కుల తాలూకా పరిరక్షణ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ కమిటీ ఉపాధ్యక్షుడు నజీర్‌అహ్మద్ సోమవారం తెలిపారు. పట్టణంలోని కమిటీ కార్యాలయంలో కమిటీ అధ్యక్షుడిగా కలిముల్లా, ఉపాధ్యక్షులుగా మున్నా, ఖాదర్‌బాషా, కార్యదర్శిగా మహ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శులుగా అన్వర్‌హుస్సేన్, రఫిక్, ట్రెజరర్‌గా అహ్మద్ నియతులయ్యారన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు నజీర్‌అహ్మద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సుబ్బరామయ్య, వరప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వలసలు నివారించాలి

కొత్తపల్లి: గ్రామాల్లో ఉపాధి కూలీలకు పనులు కల్పించి వలసలను నివారించాలని వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి నరేష్ కోరారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీఓ మేరీ, ఏపీఓ శ్రీనివాసులకు వినతి పత్రాలు ఇచ్చారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

మహానంది: ఉద్యాన పంటల సాగులో రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే నాణ్యమైన పంట ఉత్పత్తులతో పాటు అధిక దిగుబడి సాధించవచ్చని ఉద్యాన శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ హరినాథరెడ్డి తెలిపారు. గాజులపల్లె సమీపంలోని అరటి, ఇతర ఉద్యాన పంటలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగులో మెలకువలు పాటిస్తే రైతులు మేలైన దిగుబడులు సాధించవచ్చన్నారు. రైతుల అనుభవానికి తోడు శాస్త్రవేత్తల సలహాలు తీసుకుంటూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తద్వారా పంట పెట్టుబడులను తగ్గించుకోవడంతో పాటు ఆర్థికంగా లాభాలు పొందవచ్చన్నారు. గాజులపల్లె వైఎస్సార్‌సీపీ నాయకుడు కొండా మధుసూదన్‌రెడ్డి, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి నంద్యాల జిల్లా అధ్యక్షుడు మీనిగ నారాయణ, నాయకులు బొజ్జయ్య ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి వివిధ అంశాలపై చర్చించారు.



డ్రిప్ సాగును పరిశీలిస్తున్న పీడీ హరినాథరెడ్డి

సాంస్కృతిక కార్యక్రమాలపై సమావేశం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలమహాక్షేత్రంలో ఫిబ్రవరి 11 నుంచి జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై ధర్మకర్తల మండలి సభ్యులు అధికారులతో సమావేశం నిర్వహించారు. సోమవారం సాయంత్రం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు మఠం విరుపాక్షయ్యస్వామి, ఎం విజయలక్ష్మి, మధుసూదన్‌రెడ్డి స్థానిక పీఆర్వో కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ పి.అనీల్‌కుమార్, పర్యవేక్షకులు దేవిక, గుమస్తా ఎస్ అనురాధ పాల్గొన్నారు.

పశుగ్రాసం దగ్ధం

కొత్తపల్లి: కొత్తపల్లి నుంచి ఆత్మకూరు పట్టణం వైపు సోమవారం ట్రాక్టర్‌లో వరిగడ్డిని తరలిస్తుండగా మార్గమధ్యలో నందికుంట వద్ద విద్యుత్ తీగలు తగిలి మంటలు వ్యాపించాయి. గమనించిన ట్రాక్టర్ డ్రైవర్ చాకచక్యంగా గడ్డి మొత్తాన్ని రోడ్డుపైన వదిలి వెళ్లాడు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపుచేయడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఫైర్ అధికారి భీముడు నాయక్, సిబ్బంది బాలహుశేనయ్య, శ్రీనివాసులు, జిలాని పాల్గొన్నారు.


ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

పాములపాడు: ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్ నాగలక్ష్మిదేవి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది మల్లికార్జున, గుర్రప్ప, ఝాన్సీ, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పాములపాడు: మండల కేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను ఆ సంఘం మండల అధ్యక్షుడు రామకృష్ణ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, సామన్న, గోపాల్, లింగస్వామి, రమణయ్య, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతన్నల పండుగ సంక్రాంతి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి

జూపాడుబంగ్లా: రైతులు జరుపుకునే గొప్ప పండుగ సంక్రాంతి అని నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మట్లాడుతూ.. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహకారంతో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర స్థాయిలో క్రికెట్, కబడ్డీ, బాల్‌బ్యాడ్మింటన్, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో విభాగంలో గెలుపొందిన క్రీడాకారులకు వరుసగా రూ.60వేలు, రూ.40వేలు, రూ.30వేలు, రూ.20 వేల నగదు బహుమతులను అందజేస్తారన్నారు. ఇలా నాలుగు విభాగాల్లో కలిపి రూ.6లక్షల బహు మతులు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడాకారులకు ఈ క్రీడాపోటీలు తమ ప్రతిభ చాటుకొనేందుకు మంచి వేదిక అన్నారు. క్రికెట్ టీంలు అధికంగా ఉన్నందున జూపాడుబంగ్లా, నందికొట్కూరు, పగిడ్యాల, మిడుతూరు ప్రాంతాల్లో వేర్వేరుగా పోటీలు నిర్వహించి ఫైనల్ పోటీలను నందికొట్కూరు జూనియర్ కళాశాల క్రీడామైదానంలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ మల్లారెడ్డి, వైఎస్ చైర్మన్ రమేష్‌నాయుడు, పగిడ్యాల మాజీ జెడ్పీటీసీ పుల్యాల నాగిరెడ్డి, కౌన్సిలర్ జబ్బార్, చాంద్‌బాషా, శాప్ జిల్లా కోఆర్డినేటర్లు రవికుమార్, శ్రీనాథ్, నంది కళాశాల కరస్పాండెంటు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

13న ముగ్గుల పోటీలు

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 13న నందికొట్కూరు పట్టణంలోని జైజవాన్ పార్కులో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రశాంతి, కౌన్సిలర్లు వాణి, చింతా తులసమ్మ తెలిపారు. విజేతలకు వరుసగా రూ.10వేలు, రూ.8 వేలు, రూ.6వేలు, రూ.4వేలు, రూ.3వేలు, రూ.2వేల చొప్పున నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. మరో 20మందికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున కన్సోలేషన్ బహుమతి అందజేస్తాన్నారు. పోటీలు ఈనెల 13న ఉదయం 10గంటలకు జైజవాన్ పార్కులో ప్రారంభమవుతాయన్నారు. ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని, పోటీల్లో పాల్గొనే మహిళలు రంగులు, ముగ్గును వెంట తెచ్చుకోవాలని సూచించారు. వివరాలకు సెల్ నంబర్లు: 9441006963, 9490527556, 9963800371 సంప్రదించాలన్నారు.

ఎంపీడీఓ కార్యాలయాల్లో స్పందన

జూపాడుబంగ్లా: ప్రతి సోమవారం జిల్లాల్లోని అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో స్పందన కార్యక్రమం ప్రారంభమైంది. ఇదివరకు స్పందన కార్యక్రమం కోసం అన్నిశాఖల అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనే వారు. ఎంపీడీఓ కార్యాలయంలో సైతం వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం కల్పించడంతో సోమవారం ఎంపీడీఓ మంజులవాణి పంచాయతీరాజ్‌శాఖ అధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈఓపీఆర్డీ మణిమంజరి, ఏఈలు బషీర్, నాగేంద్ర పాల్గొన్నారు.

10లోగా నివేదికలు సమర్పించాలి

పగిడ్యాల/బండిఆత్మకూరు: 2023-24 సంవత్సరానికి పాఠశాలలకు అవసరమయ్యే మౌలిక సదుపాయాల కల్పన కోసం అభివృద్ధి ప్రణాళిక నివేదికలను ఈనెల 10వ తేదీలోగా సమర్పించాలని పగిడ్యాల, బండిఆత్మకూరు ఎంఈఓలు సుభాన్, కరీముల్లా ఆదేశించారు. సోమవారం హెచ్ఎంలకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.